**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 01.05.2019.

**బిల్డింగ్ మెటీరియల్ ధరలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకోవాలి.**
**– సిపిఐ(యం) డిమాండ్**

భారీగా పెరుగుతున్న సిమెంట్, ఇనుము, ఇసుక ధరలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

ఇటీవల కాలంలో సిమెంటు బస్తా ధర రూ.80/- నుండి రూ.100/-లకు పెరిగింది. స్టీలు టన్నుకు రూ.5 వేలు పెరిగింది. ఇసుక సైతం లారీకి రూ.5 వేలు పెరగడంతో నిర్మాణాలు చేపట్టిన ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కంపెనీలు సిండికేట్లుగా ఇష్టానురాజ్యంగా ధరలు పెంచుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదు. భారీగా నిర్మాణ వస్తువుల ధరలు పెరగడంతో అనేక మంది బిల్డర్లు నిర్మాణ పనులు నిలిపివేశారు. ఫలితంగా నిర్మాణ రంగంపై ఆధారపడి ఉపాధి పొందుతున్న లక్షలాది మంది కార్మికులు ఉపాధి లేక అల్లాడుతున్నారు. పెరిగిన ధరల వల్ల సామాన్యులు ఇల్లు కట్టుకునే అవకాశం లేకుండా పోయింది.

ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలి. వ్యాపారస్థులతో సమావేశాలు నిర్వహించి ధరలను అదుపులో పెట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి